
# గ్లాస్‌నోస్త్-పెరిస్త్రోయికా

'సంపూర్ణ'

"మీరు మరీనండీ" అంది విశాలాక్షి మరేం అనలేక.

"ఊరుకో" అనేశాడు కోపంగా, జ్ఞానసాగరం.



విశాలాక్షి పై మాట ఎప్పుడు అన్నా ఆయనకు నషాళం అంటుతుంది. అనే మాటేదో సూటిగా అనక, కోపాన్నీ, అయిష్టాన్నీ, యింకా రకరకాల అభిప్రాయాల్ని దాచి పెట్టుకుని తిట్టుకన్నా గట్టిగా తగిలే ఆ మాట ఆయనలో కోపాన్ని రెట్టింపు చేస్తుంది.

అందుకే ఆయన, "నే చెప్పవల్సింది చెప్పాను. నీకు వంటింట్లోగానీ పని మిగిలి వుంటే వెళ్ళి అది పూర్తి చేసుకో, లేదంటావా, లైటార్పి పడుకో" అనేశాడు.

విశాలాక్షి భర్త చెప్పిన మొదటి పనిచేయలేదు. రెండో పని చేసింది, అదీ సగం మాత్రమే! అంటే లైటార్పి పడుకోకుండా ఆ చీకట్లో అలానే కూర్చుంది.

"మరోసారి ఆలోచించండి..."

జ్ఞానసాగరం తలగడ సరిజేసుకుని, దుప్పటి మడతలు విప్పాడు...

"నేను మీకు గుర్తు చేయనవసరం లేదు. పెద్ద పిల్లలు భాస్కరం, రమణీ...."

"మధ్యలో వాళ్ళ ఊసు దేనికి..."

"ఎందుకంటే" ఆవిడ చెప్పబోయింది.

"వాళ్ళు నా మాట ఎప్పుడయినా ఎదిరించి ఎరుగుదురా? ఏం వాళ్ళకేమయిందని? వాళ్ళు సుఖంగా సంతోషంగా లేరా?...."

"సుఖం గురించి కాదండీ నేను మాట్లాడేది. మన వెనుక కోడలూ అల్లుడూ అప్పుడప్పుడు ఎలా మాట్లాడుకుంటారో మీకు తెలియదా? మీరు చండశాసనులనీ మీది వుడుంపట్టు అనీ వాళ్ళు చిరాకుపడ్డం. దానికి మనమేదో అనడం వీటి వల్ల మనం బావుకుపోయేదేం వుంది? పిల్లల్ని కని, పెంచి పెద్ద చేసి, ఓ దారి చూపించాం కదా అని ఎప్పుడు వాళ్ళని నీడలా అంటుకు తిరిగితే, శాసిస్తే ఏం బావుంటుంది?"

"యివన్నీ వాళ్ళు నీతో అన్నారా? లేకపోతే వాళ్ళు ఎవరితోనయినా అంటూంటే నువ్వుగాని విన్నావా?"

"యిలాంటి వాటికి సాక్ష్యాధారాలు వెదుకుతామా? మాట అక్ఖరలేదు. ప్రవర్తన ద్వారా మనసు చదవడం పెద్ద కష్టం అయిన పనంటారా?"

జ్ఞానసాగరం భార్య వైపు చూశాడు. విశాలాక్షి కళ్ళలో దైన్యం. బాధ మొత్తం మొహం మీద తిష్ట వేసుకొని కూర్చోవడం. ఆగి ఆగి మాట్లాడ్డం. అన్నీ చూసినా ఆయనలో పట్టుదల ఏమాత్రం సడలలేదు.

"చూడు, బొడ్డూడని వాళ్ల మాటలూ చేతలూ ఖాతరు చేసుకుంటూ పోతే దేనికీ అంతు వుండదు విశాలాక్షీ.... వాళ్ళు పిల్లలు.... పిల్లల మనస్తత్వం ఎలా వుంటుందంటే- వాళ్ళు తమకి జరిగిన మేలు యిట్టే మర్చిపోతారు. నష్టం వుంది చూశావూ- అది ఎంత చిన్నదయినా దానికి చిలవలూ పలవలూ అల్లుకుని అదే శాశ్వతం అనుకుంటారు. యిష్టం అయిన చదువూ, నచ్చిన అమ్మాయితో పెళ్ళి, నచ్చిన ఉద్యోగం, ఆ తర్వాత కొంచెం, కొంచెంగా స్వేచ్ఛ, మనసు ఎదగకుండానే ఎదిగిన వయసుని చూసి పెద్ద వాళ్ళమయి పోయామనే భ్రమ. యివన్నీ ఆవేశం మనిషికి నేర్పే విన్యాసాలు!! ఆగు నే చెప్పేది విను. చిన్నప్పుడు, అదే పాతికేళ్ళ వయసులో నాకు మా అమ్మా నాన్నా, దైవసమానులుగా కాక అప్పుడప్పుడు శత్రువులుగా అన్పించేవారు. వాళ్ల అభిప్రాయాలు నా మీద రుద్దుతున్నారనీ. అవి ఛేదించుకుని బయటపడాలనీ ఏవేవో వూహలు పుట్టేవి. కాని ఇన్నేళ్ల తర్వాత ఆలోచిస్తే, వాళ్ళు అనుకున్నట్టుగా కాకుండా, నేను అన్నదానికే వాళ్ళు తలూపి వుంటే- మనం



ఈవేళ బాధ్యతారహితంగా మిగిలిపోయే వాళ్ళమేమో!! నలుగురు పిల్లల్నీ కనీ, పెద్ద చేసీ, వాళ్ళకి సరి అయిన దారి చూపించడంలో, వాళ్ళని క్రమశిక్షణ గల వాళ్ళుగా తయారు చేయడంలో ఏమాత్రం పట్టు సడలించినా మనిల్లో వాళ్ళూ కూడా మరో రకంగా వుండే వారు...."

"కానీ అప్పటికీ యిప్పటికీ రోజులు మారాయి కదండీ..."

"రోజులు మారడమంటే...."

"మన నలుగురి పిల్లలలోనే ఎంతో వైరుధ్యం వుంది... భాస్కర్‌కన్నా శ్రీకాంత్ నాలుగేళ్ళు చిన్న.... అలాగే త్రివర్ణకీ రమణికీ ఎంతో దూరం వుంది...."

"వుంటుంది.... అయితే...."

"శ్రీకాంత్ ఈ ఊళ్ళో చేస్తున్న ఉద్యోగం నచ్చక మంచి ఉద్యోగం కోసం బొంబాయి వెడతానంటేనూ... త్రివర్ణ...."

జ్ఞానసాగరం ఒక్క ఉదుటున మంచం మీద నుంచి లేచాడు .. ఆ తర్వాత లైటు వెలిగించాడు .. ఆపైన టేబిల్ మీద వున్న సిగరెట్ పెట్టె తీశాడు ... చప్పుడు చేస్తూ అగ్గిపుల్ల మండింది...

"చూడు మనది సమిష్టి కుటుంబం. యిది యిలాగే వుండాలి. . దీన్ని విచ్ఛిన్నం చేయడం మంచిదికాదు.... ఒక యింట్లో రిటైరయిన తండ్రి, తల్లీ యిద్దరు కొడుకులూ, కోడళ్ళూ, ఒక పెళ్ళి కాని కూతురూ కలిసి జీవించడం కష్టమా? ఒకవేళ కష్టమయితే అదేమిటో నాకు అర్థంకాదు- ఎవరికి వాళ్ళు విడివిడిగా బ్రతకడం కోసం అందుకుతగ్గ మార్గాలు వెదుక్కోవడం గొప్ప పనా?? రక్త సంబంధం కాదని స్వేచ్ఛకి ఓటు వేయటం అవివేకం.. కాదంటావా?"

విశాలాక్షి మాట్లాడలేదు.

"నాకు నిద్ర వస్తోంది...."

"పడుకోండి...."

జ్ఞానసాగరం మాటలు ఆపేశాడు. ఆ తర్వాత అయిదు నిముషాలుకాకుండానే నిద్రలో మునిగిపోయాడు... కానీ విశాలాక్షికి నిద్ర పట్టలేదు. ఆమెకు పదే పదే శ్రీకాంత్ త్రివర్ణా గుర్తుకు వస్తున్నారు... శ్రీకాంత్ బొంబాయి ఉద్యోగానికి వెడతానని పట్టుబట్టడం... త్రివర్ణ తనకు నచ్చిన వ్యక్తి గురించి చెప్పడం....

ఉమ్మడి కుటుంబం అన్న తర్వాత అభిప్రాయభేదాలు వస్తాయి... తప్పదేమో కూడా!! అయితే, అవి వచ్చినంత త్వరగా సమసి పోనప్పుడు ఏం చేయాలి?? నిప్పును ఆర్పడానికి నీళ్ళు వెదికే బదులు, నేతి పాత్రలతో పరిగెడితే ఫలితం మరోలా వుండవచ్చు.. ప్రతి మార్పూ కాలానుగుణంగా వచ్చినా, కొన్ని మార్పులు చేదుల్ని రుచి చూపిస్తాయి... బొంబాయిలో దొరికిన వుద్యోగం గురించి శ్రీకాంత్ చెప్పే కారణాలు ఒక దృక్కోణంలో వివేకవంతంగా కన్పిస్తూనే మరో పెద అనర్థాలకు దారి తీసేవిగా వున్నాయి... రేపు పెద్ద కొడుకు భాస్కరం కూడా శ్రీకాంత్ లాగే వేరే చోటికి వెళ్ళి స్థిరపడతానంటే!

విశాలాక్షికి భర్తతో తను ఏం మాట్లాడాలనుకుందో, ఏ నిర్ణయం తీసుకుంటే బావుంటుందని నచ్చ చెప్పబోయిందో, ఆ ప్రయత్నంలో ఎంతవరకూ ముందడుగు వేసిందో అర్థంకాలేదు...

ఇక త్రివర్ణ విషయానికి వస్తే - త్రివర్ణ నిర్ణయం తను భర్తకు చెప్పనే లేకపోయింది.... అవును... ఆ విషయం ఎలా మొదలు పెట్టాలో కూడా తెలియ లేదు. త్రివర్ణకి పెళ్ళి కావల్సి వుంది . యిరవై ఏళ్ళు దాటాయి.. ఎన్నో సంబంధాలు చూసారు. వాటిలో నూటికీ తొంభై సంబంధాలు కట్నం కానుకల దగ్గరా, మిగతా పదీ యితర కారణాల వల్లా ఆగిపోతూ వచ్చాయి అవివాహితల జాబితాలో వున్న త్రివర్ణ అనేకానేక మంది పెళ్ళి కొడుకులని చూసింది .. వాళ్ళ తల్లిదండ్రుల్ని చూసింది... వాళ్ల మాట తీరు వింది... మధ్యవర్తుల ద్వారా మగపెళ్ళి వారి అభిప్రాయాలు, రాగతాళ లయబద్ధం లేని పాటలా పేలవంగా ఎలా తేలిపోతూ వుంటాయో అర్థం చేసుకుంది. అందుకేనేమో, త్రివర్ణ వారం నాడు కొత్త మనిషిలా తల్లి ముందు తన నిర్ణయాన్ని అతి నెమ్మదిగా నమ్రతతో మేళవిస్తూ చెప్పింది. తన జీవిత

భాగస్వామిని తను ఎన్నుకున్నానంది.... కాదు... అతగాడే తనని ఎంచుకున్నాడంది- కాబోయే భార్యగా...!!

త్రివర్ణ ఎంత నమ్రతగా చెప్పినా ఆ మాట విశాలాక్షికి వెన్ను మీద చరిచినట్టే తగిలింది...

"ఇందులో తప్పేం వుంది అమ్మా నా మనసులో మాట నీతో చెప్పకపోతే మరెవరితో చెప్పాలి..."

"అది కాదే... నాన్నగారికి తెలిస్తే యింకేమన్నా వుందా..."


త్రివర్ణ నేర్పరి. పైగా గడసరి కూడా! అందుకే కూర్చున్న తల్లి వీపు మీద వాలినట్టే వాలి, రెండు చేతులూ వీపు మీదుగా గుండెల మీదికి జరిపి కౌగలించుకుని, ఆపైన తల్లి బుగ్గ మీద చిన్న రకం ముద్దులాంటిది పెట్టింది..

"అమ్మా, నువ్వు యిప్పుడు మర్చిపోయి వుంటావే... చిన్నప్పుడు కొన్ని వేలసార్లు నన్ను నువ్వు ముద్దు అడిగి వుంటావు. నేను బుద్ధిగా యిచ్చి వుంటాను. అందుకే అడగుతున్నానమ్మా... ఈవేళ నా ముద్దు చెల్లించవా, చెప్పు" అంటూ తల్లి నుంచి జవాబు వినకుండానే సమ్మతి లభించినట్టు, సంతోషంలో లేగదూడలా వాకిట్లోంచి వసారాలోకీ, ఆపైన పెరట్లోకీ పరుగెట్టింది.....

విశాలాక్షికి అప్పటి నుంచే విషమ పరీక్ష ఎదురయింది. అందుకే అందరూ నిద్రపోయిన తర్వాత భర్తతో శ్రీకాంత్, త్రివర్ణల గురించి చెబుదామని వచ్చింది... కానీ భర్తని చూస్తే విశాలాక్షికి ముచ్చెమటలు పోస్తాయి. అదీ యిలాంటి విషయాలు మాట్లాడాలంటే మరీనూ!! భర్త మాటకారే కాదు, ముక్కోపి.. పట్టుదల వున్నా ఫరవా లేదు, తాపట్టిన కుందేటికి మూడు కాళ్ళు తప్ప, ఎక్కువ వుండడానికి వీల్లేదని, ఎదటి వాళ్ళని ముక్కు పిండి మరీ ఒప్పించే రకం....

అయినా ఎందుకో విశాలాక్షికి జ్ఞానసాగరంలో కోపం అంటే చాలా యిష్టం.... దానికి ఒకటే కారణం కావచ్చు... క్షణాల మీద తన కోపానికి ముక్కుకి తాడేసి ఆపగల సత్తా, దానికి పగ్గాలు వేయగల నిబ్బరమే అవొచ్చు!! విశాలాక్షి చూసింది... మంచం మీద శేషపాన్పుపై పవళించిన శ్రీమన్నారాయణుడిలా భర్త కనిపించాడు... అవును.. మంచం పూర్తిగా ఆక్రమించడంలో ఆయన వుద్దేశం లక్ష్మిలా తను పాదాల చెంతే పవళించమని కాబోలు ననుకుని ఆయన పాదాల దగ్గర చోటు చేసుకుని కూర్చొబోయింది....

"నీకు బుద్ధి లేదు.... వాడంటే మాత్రం..."




విశాలాక్షికి భర్త పలవరింతలు బాగా అలవాటే.... అందుకే దడుసుకోకుండా. "యిదిగో మిమ్మల్నే పలవరింతలు ఆపి పక్కకు తిరిగి పడుకోండి.... వాకిట్లో పిల్లలకు విన్పించేటంత చేటు పలవరించాలా ఎమిటి గొప్ప..." అంది వేళాకోళంగా ..

జ్ఞానసాగరం "యింకా ఏం చేస్తున్నావ్, పడుకోకుండా నువ్వు" అన్నాడు మగతగా....

* * * * * *

"నీ స్వార్థం చూసుకుంటూ, వేరింటి కాపురం పెట్టడం కోసం, నువ్వు బొంబాయి వెడతానంటున్నావని నేనంటున్నానురా.... మన వూళ్ళో రెండు వేలు సంపాదిస్తూ, మహానగరంలో మూడు వేల కోసం అర్రులు చాస్తున్నావంటే ఏమనుకోవాలి? నీకు వయసుడిగిన తల్లిదండ్రులున్నారు. ఏకాకులుగా ముందు జీవితాన్ని వాళ్ళు ఎలా వెళ్ళదీస్తారనుకున్నావ్? ఈవేళ నువ్వు, రేపు అన్నయ్య, యిలా మీరిద్దరూ వెళ్ళిపోతే మేం ఈ వూళ్ళో పడుండాలి?? ఆగు, నువ్వు చెప్పేదేమిటో నాకు తెలుసు.... అనాధాశ్రమానికి చందా యిచ్చినట్టు నెలకు యింతని మాకు పంపుతానంటావ్? ఆ డబ్బులు చూసుకుని మేం సంతోషపడాలి... నీ పిల్లల్ని చూడాలనీ, మిమ్మల్ని చూడాలనీ, యిత్యాది కోరికలు మాకు కలగకూడదు. కలిగినా వాటిని చంపుకోవాలి, అంతే కదురా..."

శ్రీకాంత్ తండ్రి మాటలకు నిశ్చేష్టుడయ్యాడు....

"నా ఉద్దేశం అది కాదు నాన్నగారూ... నన్ను సెలెక్ట్ చేసిన కంపెనీ చాలా పెద్దది. నేను వాళ్ళను యింప్రెస్ చేయగల్గితే నాకు ఫారిన్ చాన్స్ కూడా రావచ్చు.... యింత మంచి అవకాశం వచ్చిందనుకున్నానుగానీ- మీరిలా..."

"అవునురా, అదిసరే... మీ వెనక పెళ్ళికెదిగిన చెల్లెలుంది... ఇంటి మీద మీకోసం చేసిన అప్పులున్నాయి.నీ

## ఆమెకి బిడ్డలు 2 వేలమంది!

అలనాడు ఫ్లారెన్స్ నైటింగేల్ రోగుల పాలిట దేవత అయింది. ఈ నాడు మదర్ ఆంటోనియా బ్రెనెర్ మెక్సికోలోని టిజియానా ప్రభుత్వ జైలులోని ఖైదీలకు తల్లి అయి ఎనలేని సేవలు చేస్తూ వారికి జీవన జ్యోతి, ప్రత్యక్షదైవం అయింది.

అమెరికా పౌరురాలైన మదర్ ఆంటోనియా బ్రెనెర్‌ని టిజియాన ప్రజలు "సజీవ అద్భుతం" "దేవత" "టిజియాన జ్యోతి" అని అంటారు. గత పదకొండు సంవత్సరాలుగా ఆమె ప్రభుత్వ జైలులోనే ఉంటూ సేవలు చేస్తోంది. మదర్ ఆంటోనియా జైలులోని 2,000 మంది ఖైదీలను తన స్వంత బిడ్డలుగా భావిస్తూ, స్వచ్ఛంద సేవలను అందిస్తున్నది. వారందరూ ఆమెని "అమ్మ" అనే పిలుస్తున్నారు.

మదర్ బ్రెనెర్ వారికి ఆధ్యాత్మిక చింతన కలగజేస్తూ న్యాయ పరమైన, సామాజిక పరమైన సేవలను అందిస్తున్నది. న్యాయబద్ధమైన అవసరాలు చూసే కుటుంబాలు లేని ఖైదీలకు సహాయం చేయడమే కాకుండా, ఖైదీల కుటుంబ



మదర్ ఆంటోనియా బ్రెనెర్

సభ్యులకు అవసరమైన తిండి, బట్ట, వైద్య సదుపాయాలను కూడ ఆమ సమకూరుస్తున్నది.

అంతేకాదు. సహాయం, సలహాలకై వచ్చిన వందలాది ప్రజలకు చిరునవ్వుతో స్వాగతం పలికి నిర్మలమైన మనసుతో వారికి కావలసిన సహాయ, సహకారాలను అందిస్తున్నది. ఆమె ఎందరికో బ్రతుకుపై ఆశను చిగురింప చేసింది. ఫెడరల్ జుడిషియల్ పోలీస్ స్టేషన్ లోని గదులను సందర్శించడం ఆమె దైనందిన కార్యక్రమాలలో ప్రధాన మైనది. అనేక పోలీసు విభాగాలకు చెందిన ఏజెంట్లకు ఆమె పట్ల అమిత గౌరవ భావం ఉంది.

ప్రస్తుతం వేశ్యలకు, అనాధ బాలలకు ఒక సేవా సదన్ స్థాపించి తన సంరక్షణలో వారికి సంఘంలో ఒక గౌరవనీయమైన, బాధ్యతాయుత మైన స్థానం కల్పించాలని ఆమె యోచిస్తున్నది.

---

ఒక్కడి భవిష్యత్ కాదురా... యింటి గురించి ఆలోచించాలిరా!! దాని పెళ్ళి నే నెలా చెయ్యాలో, ఎలా చేయగల్నో నీకు తెలుసా.. ఒక వేళ, నువ్వూ అన్నయ్యా కలిసి అపని చేయవల్సివస్తే అదెలా పూర్తి చేయాలో మీకు తెలుసా?? అన్నయ్యా, నువ్వూ ఉద్యోగాలు చేస్తున్నారు. యింటిని నెట్టుకు వస్తున్నారు.... కానీ అదే గొప్పపని అని మీరు మురిసి పోతే అది మీ భ్రాంతి అవుతుందిరా?! ఒరేయ్... మీ దయాదాక్షిణ్యాల మధ్య బ్రతకాలని కాదురా మేం కోరేది... మీ ప్రేమలు ఎలా వుంటాయో, కళ్ళ నిండుగా చూడాలని! నీ భార్య గానీ, వదినగానీ మాకు చేయవల్సింది సేవ కాదురా, వాళ్ళ కన్న వాళ్ళకి అందించిన ప్రేమలో కొంత మాకూ రుచి చూపించడం...." అంతలో పెద్ద కొడుకు భాస్కరం వచ్చాడు అక్కడికి...

"నాన్నగారూ, నా మాట వినండి.. మనస్ఫూర్తిగా చెబుతున్నాను. మిమ్మల్ని మా మీద ఆధారపడ్డ వాళ్ళుగా మేం ఎప్పుడూ అనుకోవడంలేదు... డబ్బుతో బాధ్యతలు తీరిపోతాయన్నది కూడా మా వుద్దేశంకాదు... పట్నంలో పుట్టి, పట్నంలో పెరిగి అక్కడే ఉద్యోగం చేసే మనిషి కొద్దిలో కొద్దిగా మెకానికల్‌గా తయారవుతాడు... తన ఉద్యోగంలోంచి, అందులో పుట్టే సమస్యల నుంచి అంత త్వరగా విముక్తుడు కాలేడు... మనసు ప్రేమని బహిర్గతం చేయలేక పోవడం కూడా అలవాటవుతుంది... మీ నాన్న గారికీ మీకూ మధ్య ఎడం తక్కువ.... పైగా ఆ రోజుల్లో తండ్రి ప్రొఫెషన్ కొడుకు తీసుకునేవాడు. దాంతో యిద్దరి మధ్యా స్నేహ భావానికి ఎక్కువ అవకాశం వుండేది... కానీ మీకూ మాకూ వున్న జనరేషన్ గేప్‌వల్ల, అభిరుచుల్లో తేడాలవల్ల మనం అలా ఫీలవడం సహజం..."

"వాళ్ళు కుర్ర సన్యాసులండీ... వాళ్ళకేం తెలుసు!.. వాడు మంచి ఉద్యోగం దొరికిందనే సంతోషంలో ."

"రెక్కలు వచ్చాయిగా ఎగురుతామంటున్నారు...."

"మీరు కాదంటే బలవంతంగా నేను బొంబాయి వెళ్ళేది లేదు నాన్నగారూ....."

జ్ఞానసాగరం, చిన్న కొడుకు అలా బాధ్యత తన మీద నెట్టడంతో కొంచెం తొట్రుపడ్డాడు.

"నువ్వేమంటావురా" అన్నాడు అందుకే భాస్కరాన్ని చూసి.

"మీ యిష్టం, వాడిష్టం నాన్నా....."

"అంటే నువ్వేం చెప్పనంటావ్...."

"ఇందులో నే చెప్పేది ఏం వుంటుందమ్మా" అన్నాడు బేలగా భాస్కరం తల్లివైపు చూస్తూ.

"నువ్వు చెప్పలేవనే విషయం, మీ అమ్మ నాకు చెప్పాలన్న మాట..... పిల్లికి ఎలక సాక్ష్యం అంటారు, దీన్నే....."

"మీకు కోపం ఎక్కువ నాన్నగారూ" అంటూ భాస్కరం తన గదిలోకి వెళ్ళిపోయాడు అతని వెనకే భార్య వెళ్ళింది. ఆ తర్వాత శ్రీకాంత్ మరో గదిలోకి నిష్క్రమిస్తూంటే అతని భార్య భర్త అడుగు జాడల్లో నడిచింది....

జ్ఞానసాగరం అంతా గమనిస్తూనే వున్నాడు. హాల్లో తనూ భార్యా మిగిలారు. యిక.. ఆయన భారంగా వూపిరి తీసి ఏదో అనాలనుకునే లోపున విశాలాక్షి వంటింటి వైపు వెళ్ళడం కన్పించింది...

"ఎక్కడికి వెడుతున్నావ్...."

"బావుందండీ ... యిక్కడ కూర్చుని కచేరీ పెడితే ఎలా? నాపన్లు నాకు" అని

"అదిగో త్రివర్ణ వచ్చింది .. దాంతో" మాట ఆపి, త్రివర్ణని చూసి

"నీ విషయం మీ నాన్నగారితో నువ్వే చెప్పుకో" అన్నట్లు సౌంజ్ఞ చేసింది. త్రివర్ణ, "ఉండమ్మా . నువ్వు కూడా" అని ప్రతి సౌంజ్ఞ చేసినా లాభం లేక పోయింది.

"ఏమిటీ" అన్నాడు మూకాభినయం చేస్తూన్నకూతుర్ని చూసి....

"ఏం లేదు నాన్నా "

జ్ఞానసాగరం అక్కడే వున్న కుర్చీలో కూర్చుని చేతిలోకి పేపరు తీసుకున్నాడు పైనా, క్రిందా చూశాడు వెనక్కి తిప్పాడు మధ్య పేజీల్లోకి వెళ్ళ బోతూంటే ఓ పేజీ క్రింద పడింది 'ఉా' అని విసుక్కుంటూ వంగ బోతూంటే, త్రివర్ణ ఆపేజీ తీసి తండ్రికి అందించి, "కోపం వచ్చిందా, నాన్నా" అంది

జ్ఞానసాగరం కూతురి వైపు చూసి, "నాకు కోపం వచ్చిందని ఎవరు చెప్పారు" అన్నాడు...

"నువ్వు అర్ధాంతరంగా సిగరెట్ మీద సిగరెట్ కాల్చినా, పేపరు చదవకుండా పేజీలు తిప్పినా దానర్ధం ఒకటే . "

"నోరు మూసుకో .." అన్నాడు జ్ఞానసాగరం... కట్టలు తెంచుకు వస్తూన్న నవ్వుని పెదాలగట్ల మధ్య ఆపి పెడుతూ ..."

"మీతో ఏకాంతంగా మాట్లాడాలి నాన్నా.. ఎప్పాయింట్‌మెంట్ యివ్వండి.. ." జ్ఞానసాగరం కాసేపు ఆలోచించి .. "ఏవిషయంలో. ..." అని అడిగాడు. .

"పెర్సనల్ "

ఆయన సీరియస్‌గా త్రివర్ణ మొహం లోకి చూసి, "ఆడపిల్లలు స్వవిషయాలు తండ్రితో కాదు తల్లితో చర్చించాలి. ఆ మాత్రం తెలియదా. ." అన్నాడు. త్రివర్ణ నవ్వుతూ . "రష్యన్‌భాషలో 'గ్లాస్ నోస్త్' అనే ఓ మంచి మాట వుంది నాన్నా. . దానర్ధం అందరూ కలిసి స్వేచ్ఛగా....."

యింతలో వీధి గుమ్మం దగ్గర ఆటో ఆగిన చప్పుడయింది అందులోంచి జ్ఞానసాగరం పెద్ద కూతురు రమణీ, అల్లుడు ప్రవీణ్ దిగారు.

తండ్రి కూతురూ సంభాషణ ఆపి వాళ్ళకు ఎదురు వెళ్ళారు

★ ★ ★ ★ ★

"ఇదీ నాన్నా జరిగిన విషయం ." అంది రమణి....

"బాగానే వుంది....." విశాలాక్షి నిట్టూర్చింది...

"మా బావగారు పదేళ్ళ బట్టీ కెనడాలో వుంటున్నారు. రెండు చేతులా గడిస్తున్నారు. కానీ మా విషయం వచ్చే సరికే మామగారు మమ్మల్ని స్టేట్స్ వెళ్ళద్దంటున్నారు. ఏం చేయాలో అర్ధం కావడం లేదు ."

"ప్రభుత్వం పంపిస్తోంది .. ఐదేళ్ళు గిర్రున తిరుగుతాయి అంటే వినడంలా" ప్రవీణ్ అన్నాడు.

"ఆయన వుద్దేశం ఏమిటిట?"

"పిల్లలంతా యిలా చెట్టు కొకళ్ళూ, పుట్టకొకళ్ళూ పట్టుకుపోతే ఎలా అంటారు మీరు తిరిగిరారు. మమ్మల్ని ఏకాకులుగా చేసి పోవడానికి వీల్లేదని గొడవ." జ్ఞానసాగరం ఆలోచిస్తున్నాడు... ఆయనకు ఏం జవాబు చెప్పాలో తెలియలా!! కూతురు మొహం చూస్తే ఏళ్ళ తరబడి మంచం పట్టి ఆ రోజే పథ్యం తిన్న దానిలావుంది. . అల్లుడు సరేసరి, వ్యాపారంలో దివాళా తీసిన వాడిలా వున్నాడు. అప్పుడే అక్కడికి భాస్కరం, శ్రీకాంత్ వచ్చారు. .

"మీరు వెళ్ళిపోతే యింట్లో వుండే దెవరు?"

"అఫ్‌కోర్స్... అత్తయ్యా, మామయ్యే " వాళ్ళు పెద్దవాళ్ళు , ఏం కావల్సి వచ్చినా కొంచెం యిబ్బందే'అందుకే మేం పిల్లల్ని వదిలి వెడతాం అన్నాం. వాళ్ళతో కాలక్షేపం అవుతుంది, తోడుగా కూడా వుంటారని దానికీ వప్పుకోకుండా 'మీరు దేశాలు పట్టి పోతే మేం పసివాళ్ళని సాకాలా, యిటు మమ్మల్నీ, అటు పిల్లల్నీ అనాధలు చేసి పోకపోతేనేం', అంటారు ...."

ప్రవీణ్ బాధగా అన్నాడు. "అదికాదు, భాస్కరం .. మా నాన్న గారు ప్రతి విషయాన్నీ కన్న ప్రేమతో ముడిపెట్టి మాట్లాడతారు... పదేళ్ళుగా మేం సంసారాలు చేస్తున్నా ఆయన దృష్టిలో మేం యింకా బొడ్డు వూడని వాళ్ళమే.

## మూస ఉత్తరాలకి 'ఉద్వాసన'

★ ముఖచిత్రం బాగుంది. సీరియల్ కథలు అమోఘం అంటూ రాసే 'మూస' ఉత్తరాలు సంపాదకుడు, ప్రూఫ్ రీడరు మీరూ మాత్రం చదివే ఉత్తరాలకి ఉద్వాసన చెప్పండి!-

**అందరూ చదువుకొనే మీ భావం మీ భాష మీ ఉద్దేశం పంచుకొనే "లేఖ"లు పంపండి!**

**- ఒక చిన్న బహుమతి గెలవండి!**

**★ పద్ద ఉత్తరాల్లో ఒక దానికి**

నాలుగు మాసాలపాటు వారపత్రిక బహుమతిగా అందుతుంది. అంటే రు. 60. లు అన్న మాట! త్వరపడండి! -సం.

# ఫోటోకో వ్యాఖ్య-6 పోటీకి ఫలితాలు!



## బహుమతిపొందిన వ్యాఖ్య

"ష్! నవ్వకండి. ఇది మా మూడు తరాల ముచ్చట".

-గుబ్బల సత్యనారాయణ మూర్తి (పెదపాడు)

బహుమతిగా వీరికి రెండు మాసాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక పంపిస్తాము.

-సం.

"పాప వయస్సు మూడు మాసాలు
అమ్మ వయస్సు యిరవైయేళ్ళు
ష్! అమ్మమ్మ వయసు అడగరాదు!-"

-ఎస్. సునీత (మండపేట)

ఒకరికొకరం, మాకొకరు తోడు
ఆనందాల కేళిలో మాకెవరు సరిజోడు.

-యు. యు. యు. (ఎమ్మిగనూరు)

ముద్దులొలుకు పాపాయి అమ్మకి ఆనందం
పెరిగి పెద్ద పేరొస్తే దేశానికే ఓ అందం.

-సి. వి. నరసింహదాసు (విజయనగరం)

"ఒక్క పాపే ముద్దు
మరో మాట వద్దు"

-మంచెం నాగశైలి (సామర్లకోట)

### లక్కీ పేర్లు :

దోడవరపు నాగేశ్వరరావు, సికిందరాబాదు, మాకాని తేజస్వి, మోపూరు, ఎ జయసుధ, ఆలూరు, కె కె భవాని, తణుకు, శరగడం నరసింగరావు, గవరకంచరపాలెం, సోమయాజుల సోదరులు, హైదరాబాద్, ఇమ్మనేని అహల్య, మచిలీపట్నం, కారంచేటి, హైదరాబాద్, కె ఎన్నార్‌నమ్మి, పెనుగొండ

---

యింతెందుకు- చదువుల మీద అప్పు అయింది. ఆడపిల్లల పెళ్ళిళ్లతో అది రెట్టింపయ్యింది. ఇవన్నీ తర్వాత ఆర్థికంగా మనం ఎదిగితే తప్ప, యివన్నీ సాధ్య పడతాయా? పైగా పిల్లల్ని చదివించాలి... బోల్డుఖర్చులున్నాయి... యివేం అర్థం చేసుకోరు...."

"పిల్లలు మాతో వస్తామని పేచీ పెడితే వాళ్ళకి నచ్చ జెప్పి వప్పిస్తే ..." రమణి తనుగా నవ్వుకుని, 'మమ్మల్ని నౌకర్ల స్థాయికి 'దిగ జారుస్తున్నారవి అత్తయ్య కొత్త అర్థాలు తీస్తున్నారు. ఎలా చెప్పాలో మాకర్థం కాక యిలా వచ్చేశాం ..." అంది

"పోనీ వాళ్ళని ఈ ఊళ్లోవుండమంటే" విశాలాక్షి అంది.

"నీ మొహంలా వుంది. మా వియ్యం కుడు గూడు పుఠాణీ చేసి, నా కొడుకు మనసు విరిచేశేడని ఆయన అనుకుంటే..." జ్ఞానసాగరం అడ్డుకున్నాడు.

"ఈ సమస్య తేలేదెలా ....."

"నాన్నగారూ ... మీరు వెళ్లి ఆయనతో మాట్లాడితే బావుంటుంది.. ." భాస్కరం అన్నాడు

"నేనా.... "

"అవును నాన్నగారూ... మీరు ఏమీ అనుకోవద్దు. . అక్కయ్య చెప్పిందంతా విన్నారు. బావకూడా మనసు విప్పి చెబుతున్నాడు. .."

జ్ఞానసాగరం ఏమీ మాట్లాడలేదు. ఆయనకు విశాలాక్షి గతరాత్రి చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి అప్పటి సంఘటనలో తనూ శ్రీకాంత్ కేంద్ర బిందువులయితే - ఈ క్షణంలో కూతురూ, అల్లుడూ వియ్యంకుడూ ఆస్థానాన్ని ఆక్రమించారు. తను ఆర్థిక పరిస్థితులకన్నా ప్రేమాభిమానాలకూ, ఆప్యాయతలకూ ప్రథమ స్థానం ఇస్తే, అదేపని అక్కడ వియ్యంకుడు కూడా చేస్తున్నాడు. శ్రీకాంత్ తన భవిష్యత్ గురించి ఏవిధంగా ఆలోచించాడో, యింటి పరిస్థితులకు ఏ ప్రాధాన్యం యిచ్చాడో, తనముందు నిలబడి కూతురూ అల్లుడూ ఆ విలువలకే ఓటు వేస్తున్నారు.

తన ఆలోచనా విధానం తనకి ఎంతో గొప్పది'అలాగే తన వియ్యంకుడికి కూడా!! కానీ తను- ఈ ఆలోచనా విధానంలో ప్రేమకు పెద్ద పీట వేసి, గత కాలపు విలువలకు పట్టం కట్టాలనే తాపత్రయంలో మనసు పొరల్లోంచి పెల్లుబికే అహాన్నీ, స్వార్థాన్నీ గుర్తించలేకపోయాడు!! తనకు తన కన్న బిడ్డల మీద వుండే ప్రేమ వయసుతో పాటు అవధులు దాటి, ఆకాశమంత ఎత్తు ఎదుగుతూ వుంటే - అది తెచ్చే తొట్రుపాటులో తన హద్దుల్నే తను మర్చిపోయాడు. వయసునీ, అనుభవాన్ని, జోడెద్దులుగా చేసి భవిష్యత్‌లోకి ప్రయాణం చేయాలనుకున్న చిన్న

## ఫాలాక్షుని ఫై

### ఎన్నికల్లో అరాచకం కోర్టులో రిట్!

ఎన్నికలలోనూ తదనంతరం వోట్ల లెక్కింపులోనూ లెక్క లేనంత అరాచకం జరిగిందని శ్రీలంకలో శ్రీమతి బండారు నాయకే అంటూ యీ విషయాన్ని సుప్రీంకోర్టుకు రిట్ వేశారట- భూప్రపంచంలో ప్రతి వారికీ దేశ సేవ చెయ్యాలన్న తపన రాన్రానూ ఎక్కువవుతోంది

### నడిరోడ్డులో చోరీ!

తిరుపతి రామకృష్ణా థియేటర్‌కు, శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజీకి మధ్య రోడ్డుపై నడచి వెళుతున్న శాంతి అనే ఆమె వెనుకగా బుల్లెట్ మోటారు సైకిలు మీద రివ్వున వెళ్తూ వో వ్యక్తి ఆమె మెడలోని మంగళసూత్రాల గొలుసు తెంపుకుని పోయాడట 57 గ్రాములు బరువు కల ఆ గొలుసు సుమారు 16 వేల రూపాయలయినా వుంటుందట

### యువతి మానభంగం!

గుంటూరులో వున్న తన అన్నా వదినలను చూడాలని ఒకామె గుంటూరు వెళ్ళిందట. ఇంట్లో ఆమె అన్నా వదినా లేని సమయం చూసిన ఎదురింటి రామనాథం (అతని పేరది కాదు) ఆ యింటికి వెళ్ళి తలుపు తట్టి, లోపలకు వెళ్ళి తీరుబడిగా ఆమె మీద బడి, మానభంగం చేసి తన కోర్కె తీర్చుకుని పరారై పోయాడట

### ధూమపాన ప్రియులకు మరణ దండన!

1623-1640 కాలంలో పాలన చేసిన టర్కీ సుల్తాన్ మురద్ అనే రాజు రాత్రి పూట మారువేషంలో నగరంలో తిరిగి పొగ త్రాగే వారిని కనిపెట్టి పొద్దుటే వారికి మరణ దండన విధించేవాడట 1633 లో కాన్‌స్టాంట్ నోపుల్ తగులబడి పోయినపుడు దాని కారణం పొగ త్రాగేవారేనని కొన్ని వేల మందిని వురి తీయించాడట. రష్యాలో పొగాకు వుపయోగించే వారి ముక్కులు కోసేసేవారట 1697 లో పీటర్ ది గ్రేట్ రాజ్య పాలనలోనే పొగ త్రాగడం ఓ గౌరవంగా రూపొందిందట

### గ్రామాలలో పిల్లల దైన్యస్థితి!

భారతదేశంలోని పిల్లల జనాభాలో 80 శాతం గ్రామాలలోనే వున్నారట వీరిలో 40 శాతం మంది పిల్లలు బ్రతుక వీలు లేని చెడు- కలుషితమైన వాతావరణంలోనే బ్రతుకుతున్నారట

### అతిపెద్ద టెలిస్కోప్!

ఆసియాలో కల్లా అతిపెద్ద టెలిస్కోప్ తమిళనాడు వానియంబాడికి చెందిన కావలూరులో వున్నదట దీని వ్యాసము 2.34 మీటర్లట బరువు 120 టన్నులట ఈ టెలిస్కోపులో మామూలు కన్నుతో చూచిన వస్తువు ఆ సైజు కన్నా నలభై రెట్లు పెద్దదిగా కనబడుతుందట చుట్టూ తిరిగే వో పెద్ద డోము కింద యిది అమర్చబడి వున్నదట దీని వ్యాసము 21 మీటర్లు, బరువు 250 టన్నులునట కొడైకెనాలులో వున్న టెలిస్కోప్ కన్నా యిది చాలా పెద్దదట.

### బ్యాంకు ముందు హత్య

తిరుచ్చి కోట సమీపంలో గల రాణి పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న 31 ఏళ్ళ శక్తివేల్ అనే అతను 27న తేదిన వసూలైన 80,743 రూపాయలును బ్యాంకులో వేయడానికి 12-45 గంటలకు బ్యాంకుకు వెళ్ళాడట మేడమీద వున్న ఆ బ్యాంకు మెట్లెక్కి బ్యాంకు గుమ్మం వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి ఎవరో అతన్ని తుపాకితో కాల్చి అతని చేతిలో సంచి లాక్కుని మెరుపు వేగంతో పారిపోయారట తల వెనుక భాగంలో గుండు తగిలిన ఆ శక్తివేల్ అక్కడే మెట్ల మీదపడి గిలగిలా కొట్టుకు చనిపోయాడట ●

## గ్లాస్‌నోస్ట్-పెరిస్ట్రోయికా

వాళ్లని , బాధ్యతల్ని విస్మరించి, అనుబంధాల పంజరంలో బంధించాలనే తన తపనలో, తాపత్రయంలో తప్పిదం లేదా?? వాళ్లని- వాళ్ల జీవితాన్నీ, వాళ్ల పిల్లల్నీ ప్రేమించుకుందుకు అవకాశం యివ్వకుండా, కలకాలం తన ఒడిలో వుండి, ఓనమాలు దిద్దుకుంటూ కూర్చో మనడంలో తారాస్థాయికి చేరిన పితృ హృదయపు ఆర్ద్రత వుంటే వుండవచ్చు గానీ, అది మెచ్చుకో దగ్గ పరిణామం కాదే...!!

జ్ఞానసాగరం కుర్చీలోంచి లేచి, "నేను ఈ వేళే వెళ్ళి మీ నాన్నగారితో మాట్లాడతాను, ప్రవీణ్.... ఆయన్ని ఒప్పించడానికి ప్రయత్నిస్తాను...." అనేసి తన గది దాకా వెళ్ళి, అక్కడే ఆగి, "శ్రీకాంత్ నువ్వు కూడా నీ ప్రయాణ ఏర్పాట్లు చేసుకో... మీరు బాగుపడతా మంటే , ఆర్థికంగా ఒక్కొక్క మెట్టు ఎక్కి ఉన్నత స్థాయికి చేరతామంటే మంచిదే,... " అనేసి లోపలికి వెళ్లాడు, జ్ఞానసాగరం. గదంతా నిశ్శబ్దం .. పైగా బావురుమంటోంది.... ఒంటరి తనం కళ్ల ముందు నిలువెత్తు ఎదుగుతోంది!! ఎందుకో ఆయన చటుక్కున తన భుజాన వున్న తువ్వాలు తీసి కళ్ళు వత్తుకున్నాడు... ఆతర్వాత తనేంచేస్తున్నదీ గుర్తువచ్చి అటూ యిటూ చూశాడు.


త్వరలో.........



విద్యాశాలలో అశాంతి

ఎందుకు?

కొత్త శీర్షిక......


అప్పుడే టేబిల్ దగ్గర నుంచుని చిన్నగా నవ్వుతూ త్రివర్ణ కన్పించింది.

"ఇక్కడేం చేస్తున్నావ్....."

"తండ్రి ప్రేమ అంటే ఎలా వుంటుందో చూస్తున్నాను....." అంది తలవంచుకుని.

"సరేలే...." అనేశాడు ఆయన ఎక్కువ మాట్లాడ్డానికి ఓపిక లేని మనిషిలా...

"శ్రీకాంత్ అన్నయ్య వెళ్ళిపోతాడనేనా యీ దిగులు నాన్నా...." జ్ఞానసాగరం కూతుర్ని చూస్తున్నాడు గానీ, శరీరం లోపల ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు లేపే అలజడులకు తట్టుకోలేక వూగుతున్నాడు...

"వాడు వెళ్ళి పోయినా నేను వుంటానుగా నాన్నా యింట్లో...."

ఆయన మాట్లాడలేదు....

"నేను ఉద్యోగం చేస్తున్నాను..... మిమ్మల్ని పోషిస్తాను.... దూరంగా వున్నా వాడూ అప్పుడప్పుడు వస్తూంటా

టాడు... పెద్దన్నయ్యా వదినా వుంటారు... తప్పదు నాన్నా ఈ నాటి యువత ఆకాశాన్ని తమ హద్దుగా చూసుకోవాల్సిందే!!"

"లేదమ్మా.... నిజమే చెప్పావ్

త్రివర్ణ మాట మార్చి నే వెళ్ళి నీకు వేడి వేడి కాఫీ తెస్తాను తర్వాత మాట్లాడుకుందాం ." అంటూ వెళ్ళబోయింది...

"ఆగు...."

"ఏమిటి నాన్నా.

"సుందరం నన్ను కలిశాడు

త్రివర్ణ ఆశ్చర్య పోయింది ఆపైన భయంగా తలవంచుకుంది

"సుందరం నా కంతా చెప్పాడు. నీ గురించి చాలా చాలా పొగిడాడు. నీకు అతను యిష్టం అయినప్పుడు..... నీ యిష్టమే నా యిష్టం... సరేనా...."

"నాన్నా...."

త్రివర్ణ అంది.... "అతనికి మనింటి పరిస్థితులన్నీ చెప్పాను. యిప్పుడు పెళ్ళిళ్ళు వ్యాపార ధోరణితో జరుగుతున్నాయి. అలా మన పెళ్ళి జరగకూడదని చెప్పాను. పెళ్ళి కొడుకూ, పెళ్ళికూతురూ అగ్ని హోత్రం చుట్టూ కాకుండా డబ్బు చుట్టూ ప్రదక్షిణాలు చేయడం తప్పని యిద్దరం అనుకున్నాం.... ఆడపిల్ల పెళ్ళి చేసి అత్తింటికి పంపి, కన్న వాళ్ళు అప్పుల్లో మునిగి ఆ యిళ్ళు ఆర్థికంగా. చితికిపోవడం, అన్యాయం అనీ అనుకున్నాం... ఒక సంఘం గానీ, ఒక వ్యవస్థగానీ నిటారుగా నిలబడాలంటే చదువుకున్నవాళ్ళు సమాజాన్ని చితికి పోకుండా కాపాడాలి.... దీన్ని కూడా రష్యన్ భాషలో అందంగా పెరిస్త్రోయికా అంటారు నాన్నా.... మన సమాజానికి యిది ఓ బలవత్తరమైన టానిక్ అనుకో....."

త్రివర్ణ చెప్పుకు పోతోంది....

జ్ఞానసాగరానికి త్రివర్ణ మాటల్లో తీలగా దేశపటం ఆపైన అందంగా ఎగిరే త్రివర్ణ పతాకం కన్పిస్తున్నాయి ●

"ఆదివారాలు తప్ప నిజమైన నిద్ర ఎరుగని నేను ఎప్పుడూ పనిలో తలమునకలవుతూనే వుంటాను. అసలు పగలు పన్నెండు గంటలన్న దెవరో ! కలవురోజుల్లో ఎప్పుడూ ఏదో ఒకటి నములుతూ

# పగటికి కేవలం పన్నెండు గంటలన్న దెవరో!

–వీడియో తార సీతా



స్నేహితులతో ఫోనులో గంటల తరబడి బాతాఖానీ కొట్టే నేను స్వయంపాకం చేయడం అరుదే. నేనుండే అపార్ట్‌మెంటును అందంగా వుంచుకోవాలనుకుంటాను కనుక రోజూ కాకపోయినా అప్పుడప్పుడు ఇంటి పని చేస్తుంటాను" అంటుంది వీడియో తార సీతాపురి.



ఆమె ఒంటరి స్వేచ్ఛాజీవి. తిరగటం అంటే ఇష్టం. అవసరమయితే తన కారు తానే నడుపుతుంది. రాత్రి పడుకునే టైమ్‌ను బట్టి ఉదయం నిద్ర లేస్తుందట. ఉదయం షిఫ్ట్ లేకపోతే శరీర వ్యాయామం, డాన్స్ ప్రాక్టీసు చేస్తుంది కూడా.

సుఖ దుఃఖాలలో తోడుగా నిలిచేవారే నిజమైన స్నేహితులు. తొలి ప్రేమ మధురమైనది. తొలి ప్రియుడ్ని న్యూయార్క్‌లో కలవడం నా జీవితంలో ఓ మరువురాని ఘటన. జీవితంలో మొదట ప్రేమ, తర్వాత శృంగారం, ఆ తర్వాతే పెళ్ళి" అంటోంది ఈ వయ్యారి భామ.

పాశ్చాత్య డ్రెస్‌లనే ఎక్కువ ఇష్టపడే ఈ వలపుల రాణికి అభిమానులన్నా, బొద్దుగా వుండే పిల్లులన్నా, రామచిలుకలన్నా ఇష్టమట. వంటకాలలో లసాగ్నియా అనే ఇటాలియన్ వంటకం అన్నా, రచయితల్లో అగాథాక్రిస్టీ అన్నా ఆమెకు ప్రీతి.

టి. వి. కార్యక్రమం అంటే ఏమిటి? అంటోంది తొమ్మిది వీడియో చిత్రాలలో, దాదాపు పదిహేను చలన చిత్రాలలో అద్భుతంగా నటించిన అందాల తార సీతాపురి. త్వరలోనే వీడియో కాంట్రాక్టు బంధం నుంచి బయటపడి–టి. వి. మీద దాడి చేస్తుంది ఆమెకి అప్నాదేశ్ పరాయా లోగ్ మంచి పేరు తెచ్చింది